AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.10/2026/SP/TS** **Date: 10-06-2026**

# ప్రేమతరు 2026
## (జూలై 12 & ఆగస్టు 09 తేదీలలో)

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,
ఆత్మీయ సాయిరాం!

దేశవ్యాప్తముగా, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా భూమాత సేవ కోసం ప్రేమతరు అను పేరుతో మొక్కలు నాటే సేవా కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వస్తున్నాం.

ఈ సంవత్సరం కూడా జూలై 12 మరియు ఆగస్టు 09 తేదీలలో అఖిల భారత స్థాయిలో ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి సమితిలో తప్పనిసరిగా నిర్వహించాలని అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారు సూచించడం జరిగింది.

కావున, మన రాష్ట్రంలో పై తేదీలలో, ప్రతి సమితి తమ అనుబంధ భజన మండళ్లను కలుపుకుని భక్తి శ్రద్ధలతో ఉత్సాహ భరితంగా, నేలతల్లి ఋణం తీర్చుకునే ఈ సేవా కార్యక్రమాన్ని చక్కటి ప్రణాళికతో, సమర్థవంతముగా నిర్వహించవలెను.

ఈ కార్యక్రమంలో బాలవికాస్ పిల్లలు, గురువులు, పిల్లల తల్లిదండ్రులు, సేవాదళ్ సభ్యులు, మహిళలు పురుషులు, యువతీ యువకులు సాయి కుటుంబ సభ్యులందరూ పాల్గొనేలా జిల్లా అధ్యక్షులు మరియు సమితి కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించగలరు.

గ్రామ గ్రామాన ప్రతి పట్టణంలో ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించి వాటికి సంబంధించినటువంటి నివేదికను రాష్ట్ర కార్యాలయానికి పంపించగలరు. ఇట్టి కార్యక్రమమును మనందరము ఐకమత్యంతో ప్రేమతో కలిసిమెలిసి నిర్వహించుకుని స్వామివారి అనుగ్రహ ఆశీస్సులకు పాత్రులమవుదాం.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు